01ATP07 F_01ATP07 F.qxd 07-06-2023 PM 10:34 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 08 జూన్ 2023 పేజీలు : 04

దృఢ సంకల్పంతో రాష్ట్రాభివృద్ధి...ఎమ్మెల్యే కాపు

గడప గడపకు వైఎస్ఆర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు

గడప గడపలో సి.ఎం.పథకాలను తెలుపుతున్న ఎమ్మెల్యే కాపు

.డి.హిరేహాళ్ జూన్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో ముందుకెళ్తు ప్రజాభిధరణ పొందుతున్నారని ఇదిచూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక వృథా ప్రేలాపనలు పేలుతున్నారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. ఆయన బుధవారం మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామితో కలసి డి.హిరేహాళ్ మండల పరిధిలోని మల్లికేతి గ్రామంలో సర్ప ంచి పార్వతి, ఎంపీటీసీ అంగడి రంగమ్మ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం చెసిన అభివృద్ధి, అర్హులైన లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పాలనలో ఆ పార్టీ నాయకులు చేసిన అవినీతి అక్రమాలగురించి తెలిపారు. ప్రజలకు మంచిచేసే ప్రభుత్వం, మన సి.ఎం. జగనన్న పైన తెదేపా నాయకులు చేస్తున్న వృథా ప్రేలాపనలు, విమర్శలకు తగినబుద్ధి చెప్పాలని గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు ప్రజలకు వివరించారు. మీ అభివృద్ధి కోసం, మీ పిల్లల భవిషత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సి.ఎం.కు అండగా నిలిచి తమపై బురద జల్లుతున్న ప్రతిపక్షం తెదేపాకు వచ్చే ఎన్నికల్లో మీ ఓటుతో భవిష్యత్తులో ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డి.టి.బసవకుమార్, ఎంపిడీఓ భాస్కర్‌బాబు, పాలనాధికారి బలరాంరావు, ఎస్.ఐ.రంగడుయాదవ్, సిబ్బంది, మండల సచివాలయ కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, పరమేశ్వర్, వైకాపా నాయకులు తొండ వెంకటేశులు, పూజారిరామన్న, చంద్రశేఖర్, గోవిందు, నాగయ్య, ఎరిస్వామి, ఖాశీంపీర, సురేష్‌రెడ్డి, గన్నిగౌడ్, మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో గడపగడపకు కార్యక్రమం పూర్తి చేశాం

- ప్రజా ప్రతినిధులమంటే ప్రజా సేవకులమని చాటుకుంటున్నాం
- నాడు ఎందుకు అభివృద్ధి చేయలేదో టీడీపీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

ఎమ్మెల్యేకు ఆప్యాయతతో హారతినిస్తున్న మహిళ

వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జూన్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అందరి సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 13 నెలల కాలంలోనే పూర్తి చేయగలిగామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం 5వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పోరేటర్ జయలలితతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమాన్ని వివరించి అదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతపురం నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారంతో 100 శాతం పూర్తి అయిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 25 సచివాలయాల పరిధిలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను వివరించడం తోపాటు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్లారు. ఏ గడప వద్దకు వెళ్లిన వైసీపీపాలన పట్ల ప్రజల్లో సంతోషం, సానుకూలత వ్యక్తమవుతో ందన్నారు. దేశ చరిత్రలోనే ఏ అధికార పార్టీ ప్రజల్లోకి నేరుగా వెళ్లిన దాఖలాలు లేవన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధితో నేరుగా ప్రజల ఇంటి వద్దకే తాము ధైర్యంగా వెళ్లగలుగుతున్నామన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే తీసుకెళ్తోందన్నారు. అదే విధంగా నాలుగేళ్ల పాలనలోనే 2,200 కోట్లను సంక్షేమం కోసం రూ.650 కోట్లను రోడ్లు, డ్రైనేజీలను ఒక్క అనంతపురం నియోజ్కవర్గంలో ఖర ఉచ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 23వేల మంది పేదలకు ఇంటి స్థలాలను ఒకేసారి అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. తాము అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నేతలు గతంలోనే తాము అభివృద్ధి కార్యక్రమాలు చేయాల నుకున్నామని చెబుతుండటం హాస్యాస్పదమన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రతిపక్ష పార్టీ నేతలకు ఎమ్మెల్యే సూచించారు. గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వార్డు వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నేతలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. వైఈసపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన చారిత్రాత్మకమైనందన్నారు. ఐదేళ్ల పాలనలో కేంద్రంలో ఉన్న బిజెపితో కలిసి టీడీపీ పని చేసినా ఏ నాడూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించిపట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేడు ముఖ్యమంత్రి కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజలకు అందిస్తూ విశ్వసనీయతకు నిదర్శనంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పతంలో తీసుకెళ్తున్న అనంత వెంకటరామిరెడ్డిలు 2024 ఎన్నికల్లో మరోమారు ప్రజా ఆశీర్వాదంతో భారీ విజయాన్ని మరోమారు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, వైసీపీ నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, లక్ష్మన్న, వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు కాగజ్‌గర్ రిజ్వాన్, బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కొర్రపాడు హుస్సేన్‌పీరా, మహిళా నేతలు రాధాయాదవ్, భారతి, సుజాత, గౌరి, శ్రీదేవి, వైసీపీ నేతలు పవన్‌కుమార్, కృష్ణం రఘు, పోతులయ్య, చంద్రనాయక్, దాసరి గోవిందు, రాజునాయక్, కార్పోరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, సంపంగి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో లక్ష్యసాధన చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 07,

హాజరైన బ్యాంకర్లు, సంబంధిత అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్ళేందుకు బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో లక్ష్యసాధన చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం నిర్వహించారు. తొలుత 2022-23 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక రూ.8133.71 కోట్లకుగాను రూ.10,985.97 కోట్ల ప్రగతి సాధించినందుకు అభినందించారు. అలాగే జిల్లావ ఆర్షిక ప్రణాళికలో ప్రధానంగా విద్యా, వ్యవసాయము, పరిశ్రమల స్థాపన, ఎంఎస్ఎంఇ రంగాలకు ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి శ్రీ సత్యసాయి జిల్లావ ఆర్షిక రుణ ప్రణాళిక రూ. 10,808.35 కోట్లతో సిద్ధం చేశామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరాన్ని రుణ ప్రణాళికలో పరిశ్రమలు ఎంఎస్ఎండి రంగాలకు రూ.1401.91 లక్ష్యానికిగాను రూ.922.85 కోట్లు, వ్యవసాయ రంగాలకు సంబంధించి 4,994.01 కోట్లకు గాను రూ.7,353.92 కోట్లు, విద్యారంగానికి సంబంధించి 49.24 కోట్లకుగాను రూ.25.3 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. హౌసింగ్ రుణాలకు సంబంధించి రూ.302.34కిగాను రూ.307.73కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులు, పారిశ్రామిక వేత్తలకు అర్హత ఉన్నవారికి రుణాలు అందించడంలో ఇబ్బందులకు గురి కాకుండా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి అర్హులైనవారికి ఎప్పటికప్పుడు రుణసదుపాయం అందించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన మెరిట్ విద్యార్థులకు విద్యారుణాలు మంజూరు చేయాలన్నారు. జనసురక్ష కార్యక్రమంలో పురోగతి సాధించాలని, స్టాండ్ అప్ ఇండియా రుణాల మంజూరులో జాప్యం చేయకుండా దరఖాస్తులను పరిశీలించి ఆయా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయుంటకు,అ లాగే వివిధ కరాణాల వల్ల పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్య, పశుసంవర్థక వాఖ అధికారులు రుణ అవగాహన క్యాంపులను నిర్వహించి అర్హులను ఎంపిక చేసి ఆ దరఖాస్తులను సంబంధిత బ్యాంకులకు రుణాలు మంజూరు చేయుటకు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం 2023-24 వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం ఎపి రమణకుమార్, ఆర్‌బిఐ ఎల్‌డిఓ రెబ్బవరామన్ (హైదరాబాద్), ఎపిజిబి ఆర్‌ఓ రవీంద్రారెడ్డి, ఎల్‌డిఓ వివేకానంద(కడప), డిక్కీ మరియు ఫిక్కి సభ్యులు రమణ, ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి

మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న చైర్మన్

కదిరి, జూన్ 7 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీనరసిహ స్వామిని కర్ణాటక పౌర సరఫరాల శాఖ మంత్రి మునియప్ప కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, ఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రధాన అర్చకులు పార్థసారధిలు తూర్పు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షణలు అనంతరం స్వామి, అమ్మవారుల ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని, శేష వస్త్రములతో సన్మానించారు.

మిషన్ రాయలసీమ కార్యక్రమానికి భారీగా బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

మిషన్ రాయలసీమకు బయల్దేరి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 7 ప్రభాతవార్త : నారాలోకేష్ చేపడుతున్న యువ గళం పాదయాత్ర సందర్భంగా మిషన్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తెలుగు తమ్ముళ్లు బయల్దేరి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మ ఆదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో 200 మందికి పైగా తెలుగు యువత కార్యకర్తలు కడప జిల్లాకు బయల్దేరి వెళ్లారు. ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర రాయలసీమ జిల్లాలు దాటి వెళ్తున్న సందర్భంగా రాయలసీమ జిల్లా వ్యాప్తంగా నారాలోకేష్ వివిధ వర్గాల ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలపై మిషన్ రాయలసీమ పేరుతో పార్టీ శ్రేణులు తప్పించి భవిష్యత్తు కార్యచరణపై ఓ ప్రకటన చేస్తున్న నేపథ్యంలో తాము ఈ కార్యక్రమానికి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం కాగలదని లోకేష్ వెంట యువత ఎంత ఉత్సాహంగా నడుస్తోందని తాము కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావించి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

ఒంటరి మహిళపై వివాహమైన వ్యక్తి అత్యాచార యత్నం

బొమ్మనహాళ్, జూన్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఓ గ్రామంలో ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న మహిళపై అదే గ్రామానికి చెందిన వివాహమైన వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయంగా తెలిసిన వివరాల మేరకు.. ఓ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఓ వితంతువు ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా ఆ వితంతువుపై అఘాయిత్యానికి పాల్పడటానికి యత్నించారు. దీంతో బాధితురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు మేల్కొనేలోపు పరుగులు తీశారు. దీంతో ఆనోట, ఈనోట విషయం బట్టబయలైంది. అదే గ్రామానికి చెందిన వివాహమైన వ్యక్తి కొద్ది రోజుల నుంచి ఆమెను లోబర్చుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. రాత్రి వేళల్లో ఇంట్లో ఎవరూ ఉండరని తెలిసి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది. ఆమెకు ఎవరూ తోడు లేకపోవడంతో బుధవారం సాయంత్రం బొమ్మనహాళ్ పోలీసులను ఆశ్రయిస్తే రాజకీయ నాయకుల జోక్యంతో రాజీ కుదుర్చే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఫిర్యాదు తీసుకోకుండా పంచాయితీ చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై బొమ్మనహాల్ ఎస్ఐ శివను వవరణ కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా ఆయన ఫోన్‌లోకి అందుబాటులోకి రాలేదు. గ్రామాల్లో ఈ మధ్య కాలంలో అసాంఘీక కార్యక్రమాలు పెరిగిపోతున్నా పట్టించు కోవడం లేదని తెలిసింది. ఈ మధ్య కాలంలో బాలికల అదృశ్యాలు ఎక్కువ అవుతున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కంబదూరులో కరెంట్ కస్టాలు

- కనిపించని ఏఈ ఆచూకి,,ఇన్ ఛార్జ్ పేరుతో విధులకు డుమ్మా
- వేసవి కాలంలో నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు
- విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా స్పందిచని వైనం
- రెగ్యులర్ ఏఈని నియమించాలని ఉన్నతాధికారులను కోరుకున్నప్రజలు

విద్యుత్ సబ్ స్టేషన్

కంబదూరు, జూన్ 7,ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంబదూరులో కరెంట్ ఎప్పుడు ఉంటుందో పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. మండలంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నప్పటికి విద్యుత్ సరఫరా తీవ్ర అస్తవ్యస్తంగా మారింది. కొన్ని రోజులగా కరెంట్ పరాఫరా పై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఏఈకు సమస్యను తెలిపేందుకు పలు మార్లు ఫోన్ చేసినప్పటికి అయన స్పందించడం కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. కరెంట్ ఏఈ ఇంచార్జ్ పేరుతో కంబదూరుకు సరిగా రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కంబదూరు మండలంలో 42 గ్రామల్లో విద్యుత్ పరఫరాలో ప్రణాళిక లేకుండా అప్రకటిత విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. మండలంలో కరెంట్ ఎప్పుడు ఉంటుందో పోతుందో తెలియని పరిస్థితి, ఫలితంగా ప్రజలు వేసవి కావడంతో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి చాలా రోజుల నుంచి ఇలాగే ఉండడంతో విద్యుత్ అధికారులు పనితీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యూషన్ అప్ కాల్స్ పేరుతో ఇష్టం వచ్చినప్పుడు విద్యుత్ పరఫరాను నిలిపి వేసి ఇస్టాను సారంగా పునరుద్ధరణ చేస్తుండటంతో రైతులు పంటలకు సరైన సమయంలో నీరు పెట్టక,పరిశ్రమల వినియోగదారుల వ్యాపారం లేక నానా పాట్లు పడుతున్నారు. గ్రామాల్లో విద్యుత్ సిబ్బందిని కేటాయించిన గ్రామములో నివాసం ఉండకపోవడంతో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడితే పునరుద్ధరణ కష్టతరంగా మారుతుందని ప్రజలు అంటున్నారు. సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి సమస్యలు తలేత్తె ట్రాన్స్ ఫార్మర్లను మార్చి నూతన కరెంట్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మానసిక ఒత్తిళ్లతో విఆర్ఒ ఆత్మహత్య

మృతి చెందిన శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

లేపాక్షి, జూన్ 7 ప్రభాతవార్త : బాడుగలు కట్టడానికి డబ్బు లేక తినడానికి కూడా ఇబ్బంది కలిగి ఆర్థిక మానసిక ఒత్తిళ్లతో చోళసముద్రం గ్రామానికి చెందిన విఆర్ఒ తలారి శ్రీనివాసులు (57) ఆత్మహత్య చేసుకున్నారు. ప్రస్తుతం రొద్దం మండలం నారనాగేపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితం స్వగ్రామానికి భార్యాభర్తలు వచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూలేని సమయంలో తలుపులు వేసుకుని లోపల గడి పెట్టుకున్నారు. అయితే సాయంత్రం వరకు తలుపులు తెరవక పోవడంతో పక్క ఇళ్ల వారికి అనుమానం వచ్చి బయట నుండి వచ్చిన భార్య జయలక్ష్మికి విషయ ం తెలియచేశారు. భార్య కూడా భయపడి గ్రామంలో పెద్ద మనుషులకు విషయం తెలపగా ఓ కార్పెంటర్‌ను తీసుకొచ్చి తలుపులు తెరవగా ఇంటి పైకప్పుకు ఉన్న ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని గ్రామస్తుల సహకారంతో మృతదేహాన్ని కిందకు దించి పంచనామా చేశారు. మృతికి గల కారణాలపై పోలీసులు భార్యతో ఆరా తీశారు. నా భర్త ఓ వ్యక్తికి 10 లక్షల రూపాయలకు జామీను వేశారని పోలీసులకు తెలిపారు. అయితే అప్పు తీసుకున్న వ్యక్తి బ్యాంకుకు రుణం కట్టకపోగా తన జీతం కూడా జమవుతూ ప్రతి నెలా డిమాండ్ నోటీసు వచ్చేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో తన భర్త మానసిక క్షోభకు గురయ్యారని దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు వివరించారు. ఎస్ఐ మునీర్‌అహమ్మద్ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

డి.హిరేహాళ్ జూన్ 7 ప్రభాత వార్త : అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేసి లబ్దిదారులకు తోడుగా నిలిచి వారి మన్ననలు పొంది ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని రాయదురం అసెంబ్లీ నియోజకవర్గం ప్రత్యేకాధికారి వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో పక్కా గృహాల నివేశస్థలం స్థానిక అధికారులు, సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ది దారుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. పనులు పూర్తిచేయడంలో తాత్సారంచేస్తే పాలనాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై ఆరాతీసి రోజువారి కూలీల సంఖ్య, చేస్తున్న పనులు, కూలీలకు సకాలంలో వారి బిల్లు ఖాతాలకు జమ అవుతున్న విషయాలపై చర్చించారు. సచివాలయాల అభివృద్ధి పనులు గురించి ఎంపీడీఓ భాస్కర్‌బాబును వారించి విద్యా శాఖలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన స్టడీ మెటీరియల్, యూనిఫాం తదితర అంశాలపై విద్యాశాఖాధికారి తిమ్మప్ప ను విచారించారు. ఇందులో తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డి.టి. బసవకుమార్, ఆర్.ఐ. రామాంజనేయులు, మండల ఇంజనీర్లు హరికృష్ణ, లక్ష్మినారియణ, గృహనిర్మాణశాఖ ఏఈ జమాల్‌బాష, సచివాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

మోడి నాయకత్వంలో సుపరిపాలన

సన్మానిస్తున్న దృశ్యం

రాయదుర్గం,జూన్ 7,ప్రభాతవార్త: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో సుపరిపాలన సాగుతోందని రాయదుర్గం పట్టణ బిజేపి అధ్యక్షుడు అంబాజీ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యలయంలో నాయకుల, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. 9 సంవత్సరాలు పూర్తి చేసుకోన్న సందర్భంగా ప్రధాన మంత్రి మోడి దేశంలో కోనసాగించిన సుపరిపాలన విధానాలను ప్రజలకు చేరువేయాలనే ఉద్దేశంతో మే 30 నుంచి జూన్ 30 వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడుగా ఎన్నికైన వడే అంబాజి రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ శ్రీనిథ్‌రెడ్డి,జిల్లా ధ్రానకార్యదర్శి మల్లారెడ్డి,కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర,అసెంబ్లి కన్వీనర్ హీరోజిరావు,జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి,మండల అధ్యక్షులు విజయ్‌కుమార్,మల్లయ్యచౌదరి,అంజి,పట్టణ ఉపాధ్యక్షుడు శివశంఖర్,కంప్లీ తిప్పయ్య,ఎం.తిప్పేస్వామి,భీమసేవ నాని,కిషాన్‌మోక్ష అధ్యక్షుడు వేణుగోపాల్,పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రకాష్,హరి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బంగి శివ ఎన్నిక

బంగి శివ

రాయదుర్గం,జూన్ 7,ప్రభాతవార్త: అనంతపురం ఉత్తర ప్రాంత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న రాయదుర్గం పట్టాణానికి చెందిన బంగి శివను ఈ నెల 5,6 తేదిలలో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర ప్లినరీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ అల్ ఇండియా అధ్యక్షుడు విపి సాను,రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ప్రసన్న,లశోక్‌ల ఆధ్యవర్యంలో బంగి శివను రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బంగి శివ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కార్యకర్త నుండి రాష్ట్ర కమిటీ సభ్యుడి స్థాయి వరకు ఎదింగేందుకు సహకరించిన జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వానికి,రాయదుర్గం పట్టణ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం ప్రాంతంలో రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేయడానికి,ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం కోసం,విద్యార్థిని,విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలుగా రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

బదిలీలు వచ్చినా రిలీవ్‌కాని అధికారులు

బొమ్మనహాళ్, జూన్ 7 ప్రభాతవార్త : మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఐదు మంది విఆర్ఓలు, ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారి జాబితాలో ఉన్నందున బదిలీ చేయాలనిప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విఆర్ఓలను బదిలీ చేశారు. వీరిని స్థానిక అధికారులు రిలీవ్ చేయకుండా ఆపివేయడంపై మండలంలో విమర్శలకు దారి తీసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం అమలు చేయకపోతే సామాన్యులకు రెవెన్యూ అధికారులు ఏం న్యాయం చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వారికి కేటాయించిన గ్రామాల్లో, స్థానాల్లో విఆర్ఓలు విధులకు హాజరు కావాలని ఉన్నా వాటిని అమలు చేయకపోవడంపై విఆర్ఓలు నిరుత్సాహాన్ని వ్యక్తం చేశారు. కొంత మంది విఆర్ఓలు ఆరోగ్య రీత్యా, కొంతమంది పిల్లల చదువుల కోసం, కొంత మంది దూర ప్రయాణాలు చేయలేక బదిలీ చేయించుకుంటే మండల అధికారులు రిలీవ్ చేయకుండా ఆపివేయడంపై ఎవరికి మొర పెట్టుకోవాలో తెలియక, విఆర్ఓలు మౌనంగాఉన్నారని, మండల ప్రజలు విమర్శించారు. పై విషయమై స్థానిక తహశీల్దారు శ్రీనివాసులు వివరణ కోరగా బదిలీఐ వెళ్లేవారు ఉన్నారు. వారి స్థానంలోనూతన విఆర్ఓలు జాయిన్ అయితే పంపడానికి సిద్దంగా ఉన్నామని వారు తెలిపారు.

ముగిసిన ఎరితాత ఆరాధనోత్సవాలు

చద్రప్రభ అలంకారంలో స్వామివారు

బెలుగుప్ప, జూన్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రంలో శ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాలు బుధవారం రోజుతో ముగిశాయి. శ్రీశ్రీ ఎరిస్వామి తాత దేవాలయంలో స్వామివారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు, మహా మంగళహారతి, వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అర్చకులు అందజేశారు. స్వామివారికి చత్రప్రభ అలంకారంతో అర్చకులు స్వామివారిని దర్శించడానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు నిర్వహింపజేశారు. అందులో భాగంగానే ఆలయ ప్రాగణంలో సాయంత్రం ఉట్ల పరుశుకూడా చూడటానికి భక్తులు ఎగబడ్డారు. భజన కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశారు.

ఉట్ల పరుశు నిర్వహిస్తున్న దృశ్యం

వ్యక్తి మెడలో నుండి చైన్‌స్నాచింగ్

బాధితుడు సదాశివప్ప

హిందూపురం, జూన్ 7 ప్రభాతవార్త : సాధారణంగా మహిళల మెడలో నుండి దొంగలు చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతుంటాయి. అయితే ఇందుకు భిన్నంగా పురుషుని మెడలో నుండి బంగారు గొలుసు లాక్కెళ్లిన సంఘటన ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని మోతుకపల్లి గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. గ్రామంలో మడకశిరకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన మొక్కలు విక్రయించే నర్సరీని సదాశివప్ప అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఉదయం 7 గంటల సమయంలో ఇద్దరు దొంగలు మోటర్‌సైకిల్‌పై వచ్చారు. ఒకరు కిందకు దిగి మొక్కల ధర ఎంత అని కొనుగోలు చేసే రీతిలో నటించాడు. ఈ సమయంలో ఏమరపాటుగా వున్న సదాశివప్ప మెడలో నుండి దొంగ గొలుసును లాక్కుని మోటర్‌సైకిల్‌పై పరారయ్యారు. చోరికి గురైన బంగారు గొలుసు 18 గ్రాములు వుంటుందని బాధితుడు ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సేకరించిన భూములకు త్వరగా నష్టపరిహారం చెల్లించండి



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తిరూరల్, జూన్ 07, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల కొరకు మండలాల పరిధిలో ఇప్పటికే సేకరించి అవార్డు పాస్‌చేసి భూములకు త్వరగా నష్టపరిహారం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని శ్రీసత్యసాయిజిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎన్‌హెచ్, ఆర్‌అండ్‌బి, సర్వే, రెవెన్యూ, అటవీశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పనుల పురోగతిపై పుట్పటర్తి,

హాజరైన సంబంధిత అధికారులు

గోరంట్ల, కొత్తచెరువు, బుక్కపట్నం తహశీల్దార్‌లతో ఆరా తీశారు. అనంతరం సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతివారం సమీక్షా సమావేశంలో పనుల పురోగతి తెలపాల్సి ఉంటుందని, అటవీ భూములు సేకరించి ఉంటే అంతకు రెట్టింపు భూమిని అటవీశాఖకు ఇవ్వాల్సి ఉంటుందని, జిల్లాలో మొత్తం 136.62 ఎకరాల భూసేకరణకు రూ.18,27,50,030లు మంజూరయ్యాయని, ఇందులో 80.41 ఎకరాల విస్తీర్ణంకుగాను రూ.12,89,02,698లు నష్టపరిహారంగా అందించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను వచ్చే వారంలోపు తప్పనిసరిగా పరిష్కరించాలని తహశల్దార్లకు సూచించారు. నష్టపరిహారం వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించినట్లు అయితే పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని త్వరగా అందజేయడానికి వీలుంటుందన్నారు. ఈ సమావేవంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఎన్‌హెచ్ ఎస్ఇ మురళీమోహన్, డిఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి, సర్వే ఎడి రామకృష్ణ, భూ సేకరణ విభాగం సూపరింటెండెంట్ బాలాజీ, ఆయా మండలాలకు సంబంధించిన తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ డిఇఓ గా బాధ్యతలు స్వీకరించిన రంగస్వామి



పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ డిఇఓ రంగస్వామి

కొత్తచెరువు, జూన్ 07, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఉత్తర్వుల మేరకు పెనుకొండ ఉప విద్యాధికారిగా పని చేస్తున్న రంగస్వామి బుధవారం జిల్లా ఇన్‌చార్జ్ విద్యాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు డిఇఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు, పలువురు మండల విదా ్యధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిఇఓ రంగ స్వామి మాట్లాడుతూ, అందరి సహకారంతో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

మల్లాపల్లి హెల్త్ సబ్‌సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ

సచివాలచ రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

గోరంట్ల, జూన్ 7,ప్రభాతవార్త: మల్లాపల్లి సచివాలయంను ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా,ఎంపీప ప్రమీలా మూర్తి బుధవారం ఆకస్మిక తనఖి నిర్వహించారు. తొలుత సచివాలయంలో రిజిస్టర్‌ను పరిశీలించి,సచివాలచ ఉద్యోగుల సమయపాలన పాటించి ప్రజలకు మంచి సేవలను అందజేయాలని వైఎస్ఆర్ భీమా పనితీరు గురించి,వేరుశెనగ పంపిణి వంటి పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని సచివాలయ సిబ్బందికి తగు సూచనలు,సలహాలు తెలిపారు. ఆదే విధంగా ఆరోగ్య ఉప కార్యలయంను సందర్శించి వాక్సినేషన్ పనితీరును ఆరోగ్య సిబ్బంది పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపల్లి సంచాయితీ సర్పంచ్ శివానంద,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ నెల 11న 6వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికిరణ్

కనగానపల్లి, జూన్ 7 ప్రభాతవార్త : ఈ నెల 11వ తేది ఆదివారం ఉదయం 8:30 గంటలకు ఆరవ తరగతి చేరేందుకు విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. మోడల్ స్కూల్ ఆరో తరగతి చేరేందుకు 81 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారికి మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ కాపు



వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

రాయదుర్గం / గుమ్మగట్ట,జూన్ 7,ప్రభాతవార్త: రాయదుర్గం ఎమ్మెల్యే విప్ కాపు రామచంద్రారెడ్డి నూతన వధూవరులను నిండు నూరేళ్లు సంతోషంగా,ఆనందంగా మీరు జీవితం గడపాలని ఆ దేవుడు అష్టైశ్వర్యాలు పిల్ల పాపలతో ఎలాంటి లొటు లేకుండా జీవించాలని ఆశీర్వదించారు. గుమ్మగట్ట మండలం బీటీపీ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు హనుమంతు కుమార్తె సింధుజ,రాజుల వివాహానికి ఆయనతో పాటు పలువురు కార్యకర్తలు,నాయకులు హాజరయ్యారు. రాయదుర్గం పట్టణంలో ఆల్ అజీజియా ఫంక్షన్ హాల్ నందు వివాహ: జరిగింది.

పవిత్ర హజ్ యాత్రకు వెళుతున్న సందర్భంగా ర్యాలీ

- నూరానీ మెడికల్స్ కరీం దంపతులకు ఘనంగా వీడ్కోలు

ర్యాలిలో పాల్గొన్న హజ్ యాత్రకు వెళుతున్న నూరానీ మెడికల్స్ కరీం

ఉరవకొండ, జూన్ 7 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన నూరానీ మెడికల్స్ యజమాని కరీం, సారాంబీ దంపతులు బుధవారం పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక బీబీ జైనబ్బీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం నూరానీ మజీద్ కమిటీ, మతస్తులు వారిని సన్మానించి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. వారి యాత్ర విజయవంతం కావాలని అల్లా దయతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ యవజన సంఘం ఉపాధ్యక్షుడు మహ్మద్ అనీఫ్, బేల్దార్ జిలాన్‌బాషా, లెనిన్‌బాబు, చర్మాల శర్మన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు చేర్చిన నేత సీఎం జగనన్న

- ప్రతి ఇంటా జగనన్న సంక్షేమం పాలనపై పొగడ్తలు
- పూలకుంటలో గడప గడపకు విశేషన స్పందన

గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మగట్ట, జూన్ 7, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రజల చెంతకు సంక్షేమ పథకాల ఫలాలను చేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బుధవారం పూలకుంట గ్రామంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన ప్రజల నుండి లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వేళ్లి గడచిన నాలుగేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి,ప్రతి ఇంటికి కలిగిన ప్రయోజనం గురించి అబ్ధిదారులకు వివరిస్తుంటే ప్రజల కళ్ళల్లో ఆనందం వర్ణనాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏఏ వర్గాలకు చెందుతున్నాయో అన్న అంశంపై ఎమ్మెల్యే అరా తీశారు. ఎస్సీ కాలనీలో నెలకోన్న విద్యుత్ అంతరాయం ప్రజలు విప్ దృష్టికి తీసుకురాగా,తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి,విద్యుత్ అందరాయం లే కుండా చేయాలని ఆదేశించారు. మంచి పాలన అందిస్తే ఆ ప్రభుత్వం పట్ల ప్రజల్లో కలిగే ఆనందమే వేరని సుపరిపాలనను ప్రతి ఓక్కరూ మెచ్చుకోక తప్పదని అన్నారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండా జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదింస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేష్,ఎంపీపీ భవాని,తహశీల్దార్ బ్రమ్మయ్య,ఈవోఆర్‌డి సురేష్‌బాబు,వైసీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ్,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్తిరెడ్డి,గొల్లపల్లి కాంతరెడ్

ప్రతి గడపకు సంక్షేమం అందిస్తున్న ఘనత సీఎం జగన్ దే

- అభివృద్ధి సంక్షేమమే వైసీపీ విధానం - నగర మేయర్ మహ్మద్ వసీం

- ఘనంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముగింపు వేడుకలు

అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గడపకు సంక్షేమాన్ని అందిస్తున్న నూతన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని నగర మేయర్ వసీం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారంతో ముగిసిన సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా ముగింపు వేడుకలను నిర్వహించారు. నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్‌రమణారెడ్డిలతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్‌ను చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ నియోజకవర్గధిలో 13 నెలల పాటు నిర్వహించిన అందరి సహకారంతో పర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో అనంతపురం నగరంలో ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపొ దుతారని ధీమా వ్యక్తం చేశారు. నగరంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మేయర్ వసీం కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల సాహిత్యంలో జి.శైలజకు డాక్టరేట్ ప్రధానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలుగా పనిచేస్తున్న జి.శైలజాకు, బంగారు పతాక గ్రహీత, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం, అనంతపురం మంగళవారం పిహెచ్‌డి ప్రధానం చేశారు. ఆమె ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలుగా పని చేసి రిటైర్డ్ అయిన ప్రొఫెసర్ కె.గోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో భారతీయ నాటక, సినిమా, టివి రచయితగా ఖాతి గడించిన, మహారాష్ట్రలో ఐదు దశాబ్దాల పాటు అత్యంత ప్రభావంతమైన రచయితగా పేరొందిన, విజయ్ టెండూల్కర్ నాటకాలలో ఆడవారు ఎదొర్కనే ఇబ్బందికర పరిస్థితులు అనే అంశం మీద పరిశోధన చేసినందుకుగాను ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జి.శైలజా మాట్లాడుతూ.. ఈ పిరశోధనలో సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే పరిశోధన చేయటానికి అనుమనిచ్చిన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం, అనంతపురం, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తాళం జీవన్‌కుమార్, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు, ఇతర శైలజకు శుభాకాంక్షలు తెలిపారు.

జి.శైలజ

సమస్యల పరిష్కారానికి దశలవారీ ఆందోళన కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్యాప్టో నాయకత్వం పిలుపు మేరకు ఉపాధ్యా, విద్యా రంగ సమస్యల పరిషా 2రం కోసం మొదటి దశ ఆందోళన కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా ప్యాప్టో నాయకులు అనంతపురం డిఆర్‌ఓకి ప్రాతిని ధంయ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ వారు ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరోధించాలి, పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలి, బోధనే తర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి, పదోన్నతులను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలి, సిపిఎస్‌ను రద్దు చేయాలి, పిఆర్‌సి, ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలి తదితర డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపునరం జిల్లా ప్యాప్టో చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, సెక్రెటరీ జనరల్ జి.లింగమూర్తి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ రమణారెడ్డి, గోవింద రాజులు, నాయకులు సూర్యుడు, కోటేశ్వరప్ప, లింగమయ్య, సతీష్, సతీష్, సురేష , రాజశేఖర్, వెంకట రమణ, సర్దార్ వలి, శంకర, మూర్తి, శివశంకర్, నారాయణస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ప్యాప్టో నాయకులు

క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం ప్రకటించిన - వైఎస్ఆర్‌టిఎఫ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరే షన్ నాయకులు స్వాగతించారు హర్షిం వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీవి.రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా ప్రసాదరెడ్డి, సురేష్‌కుమార్, విశ్వనాథరెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షుడు ఇసి.విశ్వనాథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చౌదరి, అనంతపురం జిల్లా అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్, జిల్లా గౌరవ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీరాంజినేయులు, కర్నూలు జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరెడ్డి తదితరులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీం)కు క్యాబినెట్ ఆమోదించింది. 12వ నూతన పిఆర్‌సి కమిటీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కరువు భత్యం 2.73 శాతం డిఎ విడుదల చేశారు. 2023 సంవత్సరం జగనన్న అమ్మ ఒడిని జూన్ 28వ తేదిన విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,177 కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేస్తామని తెలిపారు. వీటితోపాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం అనేక ర్ణియాలు తీసుకున్నారు. అందుకు థ్యాంక్స్ సిఎం జగన్ సార్ అని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు కొనియాడారు.

ఒడిశా రైలు ప్రమాద బాధితుల కోసం క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియను సడలించిన ఐసిఐసిఐ

- ఫ్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ - క్లెయిమ్స్ విచారణకు 24/7 హెల్ప్‌లైన్

అనంతపురం కల్చరల్, జూన్ 7 ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను సడలించింది. ఈ పెను విషాధం వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీ తమ క్లెయిమ్స్ పరిష్కారాన్ని సైతం వేగవంతం చేసింది. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద కవర్ చేయబడిన వారితో సహా అందరికీ మరణం, ఆరోగ్య క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ కేవలం మూడు ప్రాథమిక పత్రాల ఆధారంగా చేయబడుతుందని సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీస్ బ్యాంకర్ అన్నారు. క్లెయిమ్స్‌లను సెటిల్ చేయడానికి బ్యాంక్ ఖాతా వివరాలు, మున్సిపల్ అధికారుల నుంచి మరణ ధృవీకరణ పత్రం. మరణ ధృవీకరణ పత్రం అందుబాటులో లేకుంటే, ఆసుపత్రులు, ప్రభుత్వ అధికారులు లేదా పోలీ సులు జారీ చేసిన మరణించిన ప్రయాణికుల జాబితా నామినీ యొక్క చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువు కాపీ, క్లెయిమ్ సంబంధిత విచారణలకు సహాయం చేయడానికి, కంపెనీ ప్రత్యేక 24/7 హెల్ప్‌లైన్ నెంబర్‌ను (1-860-266-7766) ఏర్పాటు చేశామని తెలిపారు.

సిపిఎస్‌ను రద్దు చేయకుండా జిపిఎస్ అనే మాట ఆమోదయోగ్యంకాదు

- ఉద్యోగులు, ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌ను కొనసాగిస్తూ జిపిఎస్‌ను ఇస్తామనటం అనేక అనుమానాలకు తావిస్తోంది

- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

ఒకపక్క సిపిఎస్‌ను కొనసాగిస్తూ జిపిఎస్‌ను ఇస్తామనటం ఆమోద యోగం కాదని గత ప్రభుత్వం వేసిన ఎస్సీ టక్కరి కమిటీ ఇచ్చిన నివేదికను దాదాపు యధావిధిగా అమలు చేస్తూ ఉద్యోగులకు మేలు కలుగుతుందని చెప్పడం భావ్యం కాదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏదైతే హామీ ఇచ్చారో ఆ హామిని యదావిధిగా కొనసాగించి పాత పెన్షన్ ఇవ్వాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగులను మోసం చేయడమే.. పాలేం రామాంజినేయులు యాదవ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

గత నాలుగు సంవత్సరాలీఉగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పున:ప్రవేశపెడుతుంది. ఈ ప్రభుత్వం అనుకొన్న ఉద్యోగుల ఆశలు అడియా శలు అయ్యాయి. జగన్ అధికారంలోకి వచ్చిన వారంలోనే ఎటువంటి కమిటీల కాలయాపన లేకుండా పాతపెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన ప్రస్తు త ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఇప్పటికే ఐదు రాష్ట్రాలు పాత పెన్షన్ పునరుద్ధరించాయని, త్వరలో కర్ణాటకలో పాతపెన్షన్ వైపు అడుగులు పడుతున్నాయి. పాత పెన్షన్ ఇస్తామని జిపిఎస్‌ను అమలు పరచడం ఉద్యోగులను మోసం చేయడమే, ఇంతకంటే సిపిఎస్ విధానంలోనే ఉద్యోగులకు ఆర్థిక వెసులుబాటు ఉండేదన్నారు. మాకు ఈ సిపిఎస్, జిపిఎస్ కాదు కావాల్సింది, మాకు ఓపిఎస్ (ఓల్డ్ పెన్షన్) ఒకటే మాకు కావాలన్నారు.

పిఆర్‌సి కమిషన్ నియామకంపై హర్షం

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

ఈ నెల 7వ తేది జరిగిన కేబినెట్ మీటింగ్‌లో పిఆర్‌సి కమిషన్ నియమించడం, గ్యారెంటీ పెన్షన్ స్కీంకి ఆమోదం తెలపడం, కాంట్రాక్టుఉద్యోగులను క్రమబద్ధీకరించడం, జనవరి 22కి సంబంధించిన డిఏ ఉత్తర్వులు వెలువడం లాంటి అనుకూల నిర్ణయాలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తు న్నట్లు వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పి.అశోక్‌కుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లాప్రధాన కార్యదర్శి కె.గోవిందరెడ్డి, రాష్ట్ర నాయకులు రాధాకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, రమణ, విశ్వనాథరెడ్డి ఓబిరెడ్డి బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నీళ్ల వీరేచనాలపై తల్లులకు అవగాహన

యల్లనూరు, జూన్ 7 ప్రభాతవార్త

మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఐడిసిఎఫ్ కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలలోపు పిల్లల్లో వచ్చే నీళ్ల వీరేచనాల పట్ల తిమ్మంపల్లి ప్రాథమక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయినాగశ్రీ బుధవారం తల్లులకు అవగాహన కల్పించారు. నీళ్ల వీరేచనాలు అయినప్పుడు ఎక్కువగా నీరు పోయే అవకాశం వుందని కావునా ఒఆర్ఎస్ ద్రావణం ద్వారా నీళ్ల వీరేచనాలు తగ్గించవచ్చున్నాంన. జింక్ మాత్రలు కూడా 14 రోజులు ఇవ్వాలన్నారు. మాత్రలు వాడడం వల్ల త్వరగా కోలుకోవచ్చని డాక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వీరనారాయణ, ఎఎన్ఎం జయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, సిహెచ్ఒ ప్రమీల, అంగన్‌వాడి టీచర్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాయినాగశ్రీ

నేడు నూతన డిడి బాధ్యతలు స్వీకరణ

- విఫలమైన డిడి విశ్వమోహన్‌రెడ్డి ప్రయత్నాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ నూతన డిప్యూటీ డైరెక్టర్ మధుసూధన్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరిస్తుండటంతో గత వారం రోజులుగా నెలకొన్న ఉత్కంటకు తెరపడనుంది. నూతన డిడి బుధవారం సాయంత్రము కొండవీడు ఎక్స్‌ప్రెస్‌కి బయలుదేరి గురువాడం ఉదయం నాలుగు గంటలకు అనంతపురంకి చేరుకోనున్నారు. తర్వాత కలెక్టర్‌ని కలిసి బాధ్యతలు స్వీకరిస్తున్న విషయం జిల్లా అధికారులకు సమాచారం అందడంతో అందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ నుంచి బదిలీ అయిన డిడి విశ్వమోహన్‌రెడ్డి ఇక్కడే కొనసాగేందుకు తన సామాజిక వర్గంతో కలిసి గత వారం రోజులుగా చేసిన ప్రయత్నాలు అన్ని విఫలం కావడంతో ఆ శాఖలోని పలువురు ఉద్యోగులు, వార్డెన్లు, వర్కర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

కదిరి, జూన్ 7 ప్రభాతవార్త

బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని చైల్డ్‌లేబర్ డ్రైవ్ స్క్వాడ్ మానిటరింగ్ ఆఫీసర్ అబ్దుల్ మాలిక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు షాపులను తనిఖీ చేశారు. చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వివిధ షాపుల్లో ముగ్గురు బాల కార్మికులను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేది వరకు చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా పట్టణంలో పలు షాపులను తనిఖీ చేసి ముగ్గురు బాల కార్మికులను గుర్తించామన్నారు. ఎవరైనా బాలకార్మికులను పనుల్లో చేర్చు కుంటే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిసెట ంట్ లేబర్ ఆఫీసర్ నెహరుద్దీన్, దిశ జమిందర్ రామకృష్ణ, కానిస్టేబుల్ గౌసియాభాను, రైట్స్ ఎన్‌జీఓ సభ్యురాలు సరళ తదితరులు పాల్గొన్నారు.

షాపులను తనిఖీ చేస్తున్న అధికారులు

జగనన్న పెళ్లికానుక పంపిణీ

శింగనమల, జూన్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామాంజినమ్మ-శ్రీనివాసులు కుమార్తె గత నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. వీరు జగనన్న పెళ్లికానుకకు దరఖాస్తు చేసుకోగా నేరుగా రామాంజినమ్మ అకౌంట్‌లో లక్ష రూపాయలు జమా అయింది.

రూరల్ మండల ఎంపిడిఓగా వై. పుల్లయ్య భాధ్యతలు స్వీకరణ

అనంతపురం రూరల్, జూన్07ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండల ఎంపిడిఓగా నంద్యాలలో పనిచేస్తు పదోన్నతిపై వై.పుల్లయ్యను నియమించడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వికరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది ముందుగా స్వాగతం పలికారు. నూతన ఎంపిడిఓకు ఇక్‌చార్జ్ ఎంపిడిఓకు భాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓగా భాధ్యతలు స్వికరించిన వై.పుల్లయ్య మాట్లాడుతూ రూరల్ మండలంలోని ప్రజలందరికి అందుబాటులో ఉండి ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించడంతో పాటు రూరల్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాన్నారు.

రూరల్ మండల ఎంపిడిఓగా భాధ్యతలు స్వీకరించిన వై.పుల్లయ్య.

అనంతపురం క్రికెట్ లీగ్ పోటిలు

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 7,ప్రభాతవార్త: అనంతపురం ఆర్డిటి మైదానం నందు మూడవ రోజు జరిగిన పోటిలు శరవణ స్లగ్గర్స్ మరియు కోగాటం వారియర్స్ మద్య మ్యాచ్ ఉదయం జరిగింది. టాస్ గెలచి కోగాటం వారియర్స్ తోలుత బ్యాటింగ్ ఎంచుకున్నారు. కోగాటం వారియర్స్ 19.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేశారు.బ్యాట్స్‌మన్ కెఎస్ అంకిత్ 27 బంతుల్లో 32 పరుగులు,వెదు పోర్లు,బి,యోగానంద 31 బంతుల్లో 31 పరుగులు చేశాడు.బౌలర్లు చంద్రశేఖర్ 1/27,ఖాదర్ వలి 2/18,షెక్ సాహిల్ 1/21.అనంతర ం శర్వణ్ స్లగ్గర్స్ 18.2 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేశారు.బ్యాట్స్‌మన్ ఎం.రాజకుళ్లాయప్ప 19 బంతుల్లో 29 పరుగులు,నాలుగు పోర్లు,డి.సాయి వినయ్ 26 బంతుల్లో 27 పరుగులు,బౌలర్లు బిఎస్ వినయ్ కుమార్ 2/10,ప్రదీప్ రెడ్డి 2/29, సంతోష్ 2/26 వికెట్లు తీశారు. కోగాటం వారియర్స్ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది.బి.సంతోష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఆవార్డును దాదా ఖలందర్ పుట్ బాల్ కో ఆర్డినేటర్ ఎఎస్ఎ ప్రదానం చేశారు. మధ్యహ్నం అనంత రైజింగ్ స్టార్స్ మరియు స్పార్టాన్స్ జట్ల మద్య మ్యాచ్ జరిగింది. అనంత రైజింగ్ స్టార్స్ జట్టు టాస్ గెలచి ఫిల్డ్ ఎంచుకున్నారు. స్పార్టాన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 148 పరుగుల చేశారు.బ్యాట్స్ మన్ జి.సంతోష్ కుమార్ 39 బంతుల్లో 42 పరుగులు,నాలుగు పోర్లు,సిక్స్,ఎస్ మహాబూబ్ ఫీరా 29 బంతుల్లో 39 పరుగులు,నాలుగు పోర్లు,రెండు సిక్స్ కోట్టారు,వెంకట్ లోకేష్ 24 పరుగులు చేశారు.బౌలర్లు ఎస్ఎండి కమిల్ 2/23.అనంత రైజింగ్ స్టార్స్ 14.1 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి 151 పరుగులు చేశారు.బ్యాట్స్‌మన్ అర్జున్ టెండ్కూర్ 38 బంతుల్లో 66 పరుగులు, పన్నెండు పోర్లు,జయంత్ కృష్ణ 25 బంతుల్లో 36 పరుగులు మూడు పోర్లు,ఒక సిక్స్.అక్షకమన్ కుమార్ 13 బంతుల్లో 19 పరుగులు ఐదు పోర్లు, ఎంకె దత్తారెడ్డి 12 బంతుల్లో 27 పరుగులు,రెండు పోర్లు,రెండు సిక్స్‌లు(రిటైర్డ్ హర్ట్) నాటౌట్‌గా నిలచారు అనంత రైజింగ్ స్టార్స్ 9వికెట్ల తేడా తో విజయం సాధించింది.. మ్యాన్ ఆఫ్‌ది మ్యాఫ్ ఆవార్డును అర్జున్ టెండూ ల్కర్‌కు ఎఎస్ఎ అకాడమి మేనేజర్ వంశీ కృష్ణ ఒరిగంటి ప్రదానం చేశారు. మ్యాచ్‌లను ఆర్‌డిటీ డైరెక్టర్ సి.సాయి కృష్ణ,ఎడిసిఎ కార్యదర్శి కె.మధు ఆచారి,ఎఎంసి డిప్యూటీ మేయర్ కె.భాస్కర్‌రెడ్డి,కోచ్‌లు శర్మన్ వలి, హరినాథ్‌రెడ్డి, నరేష్,ప్రవీణ్,భాను ప్రకాష్, షోయబ్,భార్గవ్,దాదా ఖలందర్ ఎస్ అండ్‌సి బొమ్మన్న,ఆర్ కుమార్ తిలకిం చి ఎర్పాట్లు చేశారు. గురువారం జరిగే మ్యాచ్‌లు ఉదయం కోగాటం వారియర్స్, అనంత రైజింగ్ స్టార్స్.మధ్యాహ్నం శరవణ స్లగ్గర్స్ మరాయు స్పార్టాన్స్

మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డును అందిస్తున్న దృశ్యం

విత్తన పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు

యాడికి, జూన్ 7 ప్రభాతవార్త

మండలంలోని వేములపాడు గ్రామంలో బుధవారం రైతు భరోసా కేంద్రం లో నిర్వహిస్తున్న విత్తన పంపిణీ కార్యక్రమాన్ని గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రంలో ఎంత మంది రైతులు వేరుశనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాడికి మండల వ్యవసాయా ధికారి కార్యాలయంలో మండల పరిధి రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందు బాటులో వుండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి ఇచ్చిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పలు సూచనలు సలహాలు అందించారు. మండల కేంద్రంలోని వెంకట్ ఎరువుల దుకాణాన్ని పరిశీలించి పత్తి విత్తనాల వివరాలు తనిఖీ చేశారు. రైతులకు ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అందించాలని, ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కావేరిసముద్రం శ్రీరామ్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని రాష్ట్రపతి అవార్డు గ్రహీత మిద్దె చిన్నపుల్లారెడ్డి సేవాస మితి (ఎస్‌పిఎస్) అధ్యక్షులు, మాజీ సర్పంచు కావేరిసముద్రం శ్రీరామ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌రెడ్డి ఎమ్మెల్యేకు చిరుకానుక అందచేశారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డికి చిరుకానుక అందచేస్తున్న శ్రీరామ్‌రెడ్డి

గర్భసంచి వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఫయాజ్‌బాష ఆర్థికసాయం

తాడిపత్రిఅర్బన్, జూన్ 7 ప్రభాతవార్త

గర్భసంచి వ్యాధితో బాధపడుతున్న దిల్షాద్ అనే మహిళకు తాడిపత్రి పట్టణంలోని ఫయాజ్ బాష ట్రస్ ట్ కార్యాలయంలో బుధవారం ట్రస్ట్‌చైర్మన్ హీరాపరం ఫయాజ్‌బాష 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం బైపాస్‌రోడ్డులో నివాసం వుంటున్న దిల్షాద్ కొన్ని రోజులుగా గర్భసంచి వ్యాధితో బాధపడుతోంది. వైద్యఖర్చుల కోసం ఆర్థికసాయం చేయాలని ఆమె ఫయాజ్‌బాషను కోరింది. దీంతో స్పందించిన ఫయాజ్‌బాష ఆమెకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసి మానవతా వ్నాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గురుప్రసాద్, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, తదితర వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న ఫయాజ్‌బాష

బాలిక శస్త్రచికిత్స కోసం రక్తదానం

యాడికి, జూన్ 7 ప్రభాతవార్త

నంద్యాలలోని ఉదయానంద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ బాలి కకు శస్త్ర చికిత్స నిమిత్తం మూడు యూనిట్లు ఏ పాజిటీవ్ రక్తం కావాలని వైద్యులు తెలి పారు. ఒక యూనిట్ రక్తం బంధువు ఇవ్వగా మిగిలిన రెండు యూనిట్ల కోసం బాలిక బంధువులు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణను సంప్రదించారు. దీంతో ఫౌండేషన్ సభ్యులు సిద్దవటం తిరుమలరెడ్డి, గుత్తి మండల ం కరిటికొండ సభ్యుడు కాయపాటి నరేష్‌యాదవ్‌కు విషయం తెలియచేశారు. వారు నంద్యాలలోని ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. దీంతో బాలిక శస్త్ర చికిత్స సజావుగా సాగిందని బాలిక బంధువు రాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చింతా నరసింహ, బడిగించల వేణు, రక్తదాతలు సిద్దవటం తిరుమలరెడ్డి, కాయపాటి నరేష్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

అనంతలక్ష్మి కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం

ఎస్కేయూ,జూన్ 7,ప్రభాతవార్త: అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్ మరియు ఎస్ శాఖ ఆధ్వర్యంలో జూన్ 7వ తేదిన ఘనంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందరబంగా మొదటి సంవత్సరం బి టెక్ మరియు ఎంబిఏ విద్యార్థులకు మంట లేకుండా వంట అనే అనే అంశంపై పోటీలు నిర్వహించి బహు

04ATP13_04ATP13.qxd 07-06-2023 PM 10:55 Page 1

సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

శ్రీసత్యసాయిజిల్లా,
జూన్ 07 , ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వం సంపూర్ణ అంధత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న డా.వైఎస్ఆర్ కంటి వెలుగు, అవ్వతాతల కార్యక్రమాన్ని అన్ని సంస్థలు విజయవంతం చేయాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అంధత్వ నివారణ సొసైటీమరియు పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహజించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఇప్పటి వరకు 60 యేళ్ళకుపై బడిన వారికి 60 శాతం కంటి పరీక్షలు జరిగాయని, అలాగే శుక్లాలు ఉన్నవారికి 60% శరస్త్రచికిత్సలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో ఈ యేడాది జిల్లాలో మిగిలిన 40% పూర్తిచేసి వాటి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జిఆల్లలో 60 యేళ్ళ కుపైబడిన వారు 2,22,724 మంది ఉండగా, సుమారు 1,33,026 మందికి కంటిపరీక్షలు నిర్వహజం చడం జరిగిందన్నారు. 8,284 మందికి శుక్లాల ఆపరేష న్‌లు జరిగినట్లు గుణాంకాల ద్వారా తెలియవచ్చిం దన్నా రు. జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో 15 టీంలు వెళ్ళి రోజుకు 900 మందికి పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నేరుగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందున ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగాస్వాములు కావాలని, జిల్లాలో అంధత్వనివారణకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిఆల్ల వైద్యఆరోగ్య శాఖ అధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి, డిపిఎం డా.అనురాధ, డా. భాస్కర్, పుట్టపర్తి పీస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి డా. యుగంధర్, లయన్స్ ఐ హాస్పిటల్ ధర్మవరం ప్రతి నిధి శివప్రసాద్, జనహిత ఆసుపత్రి హిందూపురం ప్రతి నిధి కృష్ణకుమార్, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి బెంగు ళూరు ప్రతినిధి, ఎస్.టి.జ్యూడ్స్ ఆసుపత్రి చిలమత్తూరు ప్రతి నిధి తదితరులు పాల్గొన్నారు.

డా.వైఎస్ఆర్ కంటి వెలుగుపై ప్రతినిధులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

గృహప్రవేశ కార్యక్రమానికి హజరైన మాజీ మంత్రి పరిటాల సునీత

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్, జూన్ 07 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం పాపంపేట మాజీ ఎంపిటిసి లింగమయ్య యాదవ్ నూత న గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత హజరయ్యారు. అనం తరం తెలుగు యువత అధ్యక్షులు మాదినేమి కృష్ణ నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మండల,స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

544డి రోడ్ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 7,ప్రభాతవార్త: పామురాయి నుండి తాడి పత్రి మండలం బుగ్గకోన వరకు నిర్మిస్తున్న 544డి రోడ్ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది,ఏడు మండలాల మీదుగా వేస్తున్న జాతీయ రహదారి కోసం సుమారు 500 కుటుంబాల ఇల్లు,సాగు భూమి కోల్పోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూ పాల్ తెలిపారు.వీరికి 2019 నాటి భూమి విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం రైతులను దగా చేయడ మేనని ఆయన విమర్శించారు.గత తొమ్మిది సంవత్సరాల క్రితం బుక్కరా యసముద్రం నుండి తాడిపత్రి వరకు రోడ్డు వెడల్పు చేసిన సందర్భంగా సుమారు 450 ఇల్లును తోలగించారు.బికెఎస్ మండలంలోని రోటరిపురం ,రెడ్డిపల్లి,కొక్రపాడు గ్రామాల్లో పరిహారం చెలించకుండా ఏడు సంవత్సరాలు ప్రజలను ఇబ్బం దులు పెట్టారు.ఈ గ్రామాల ప్రజలు అప్పులు చేసి ఇల్లు కట్టుకున్న రెండు సంవత్సరాలకే మరల రోడ్డు వెడల్పు పేరుతో తొలగించాలని అధికారులు మార్కింగ్ ఇవ్వడం దారణమన్నారు.బాధిత కుటుంబాలకు నష్టం అధారంగా పరిహారం నిర్ణయించకుండా అధికార పార్టీ నాయకుల అదేశాలకు అనుగు ణంగా నిర్ణయిస్తున్నారు.ఇచ్చే పరిహారం కూడా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కాకుండా జాతీయ రహదారి నిబంధనలు ప్రకారం చెల్లించాలనే నిర్ణయాన్ని సిపిఎం విమర్శించింది.గ్రామ సభలు జరపకుండా పరిహారం నిర్ణయించడాన్ని సిపిఎం,ఏపీ రైతు సంఘం తీవ్రంగా వేతిరేకిస్తూ తహశీల్దార్ ఆఫిసుల వద్ద,కలెక్టర్ ఆఫిస్ వద్ద ఆందోళన చేసిన తర్వాత గత నెల 24వ తేది గ్రామ సభలు జరిపారు.రోడ్ నిర్వసితులకు చెల్లించే పరిహారం ప్రస్తుతం భూమి మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇవ్వాలని, రాజకీయం జోక్యం లేకు ండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.

నీరు పారేదెలా..?!

- కూలిపోయి నాలుగేళ్లైనా పీఏబీఆర్ రెగ్యులేటర్ పునః నిర్మాణం చేయని దుస్థితి
- ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మంజూరు చేయని రాష్ట్ర ప్రభుత్వం
- పొలాలకు వెళ్లే ప్రధాన దారిసైతం మూసుకుపోయి అవస్థలు పడుతున్న రైతులు
- జూలైలో నీటి విడుదలకు అడ్డంకిగా రెగ్యులేటర్‌వద్ద కూలిన షట్టర్లు, రాళ్లు



మోపిడి గ్రామంవద్ద లింక్ ఛానల్ పీఏబీఆర్ రెగ్యులేటర్ కూలిపోయిన దృశ్యం

లింక్ ఛానల్‌వద్ద కూలిపోయిన రెగ్యులేటర్ కట్టడాలు

కాలువలో అడ్డుపడిన రాళ్లు

ఉరవకొండ,
జూన్ 7 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్ద తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్ఎల్‌సీ) పైగల కూలిపోయిన పీఏబీఆర్ రెగ్యూలేటర్ పాలకులకు నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఆలనా పాలనకు నోచుకోక, ఏడాది కొకసారి కనీస మరమ్మతులు కూడా జరుగకపో వడంతో క్రమేనా శిథిలమవుతూ వచ్చిన రెగ్యూలేటర్ కట్టడాలు గత 2020 ఆగస్టు మోదటి వారంలో పూర్తిగా కుప్పకూలిపోయిన విషయం తెలిసిందే. రెగ్యూలేటర్ కూలిపోయి దాదాపు నాలుగేళ్లు గడుస్తుండగా పునః నిర్మాణానికి నోచుకోకపోవడంతో కూలిపోయిన రెగ్యూలేటర్ కాంక్రీట్ కట్టడాలు, షట్టర్లు, రాళ్లను కూడా తొలగించకపోవడంతో కాలువకు నీటిని విడుదల చేసినా పీఏబీఆర్‌కు చేరే అవకాశం లేదని స్పష్టమౌతోంది. సరైన సమయంలో వర్షాలు కురిస్తే ప్రతి ఏడాది తరహాలో జూలై రెండో వారంలో హెచ్ఎల్‌సీకు తుగంభద్ర జలాశ యం నుండి నీరు విడుదల కానుండగా ఆ నీటిని ఎలా ముందుకు పంపుతారో అధికారులకే తెలియాలని స్థానిక రైతులు వాపోతున్నారు. రెగ్యూలేటర్ కూలిపోయిన క్రమంలో మోపిడి లింక్ ఛానల్‌వద్ద నుండి నియంత్రణ లేకుండా నీటిని విడుదల చేస్తే బలహీనంగావున్న పీఏబీ ఆర్ లింక్ కాలువకు అనేకచోట్ల గండ్లుపడే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. అధికారులు మాత్రం నూతన రెగ్యులేటర్ నిర్మాణానికి 2020లోనే 3.3 కోట్ల రూపాయలు అవసరమవుతుందని అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపగా నేడు అంచనా వ్యయం రెట్టింపయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. వ్యవ సాయానికి పెద్దపీట వేస్తున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగేళ్ల క్రితం కూలి పోయిన రెగ్యులేటర్ పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. హెచ్ ఎల్‌సీ అధికారులకు సైతం కాలువకు నీరు విడుదలైన సమయంలో మాత్రమే ఈ రెగ్యులేటర్ గుర్తుకు వస్తుందని ఆ తరువాత దాని గూర్చి ఎవరూ మాట్లాడరని స్థానిక రైతులు వాపోతున్నారు.

నాలుగేళ్లు కావస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం : ఎన్.మధుసూదన్, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి.

పీఏబీఆర్ రెగ్యూలేటర్ కూలిపోయి దాదాపు నాలుగేళ్లు గడుస్తుండగా దాన్ని పునఃనిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం దారుణం. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని సీయం జగన్‌తో మోదలు ప్రభుత్వ పెద్దలు ఎప్పుడూ చెబుతూ ఉంటారని కాని చేతల్లో మాత్రం రైతుల కష్టాన్ని గుర్తించడంలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంతటికీ తాగునీటి అందించే పీఏబీఆర్ కాలువకు సంబంధించిన రెగ్యూలే టర్‌ను పునఃనిర్మించడం అత్యవసరమైనా పట్టించుకోవడం లేదు. రెగ్యూలేటర్ కూలిపోవడంవల్ల పొలాలకు వెళ్లే దారి కూడాలేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. నియంత్రణ లేకుండా కాలువకు నీటిని విడుదల చేస్తే బలహీనంగావున్న పీఏబీఆర్ కాలువ సైతం తెగిపోయే అవకాశాలు కనబడుతున్నాయి. టీబీ డ్యాం నుండి కాలువకు నీటి విడుదలకు నెలరోజులపైచీలకు సమయం ఉంది కాబట్టి అధికారులు తాత్కాలిక చర్యలైనా చేపట్టాలి.

మహిళా సంక్షేమాన్ని మహిళల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

- జిల్లా అధ్యక్షురాలికి సూచించిన విజయసాయిరెడ్డి

విజయసాయిరెడ్డిని కలిసిన మహిళా నేత శ్రీదేవి

అనంతపురం సిటీ,
జూన్ 7 ప్రభాతవార్త

దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నాడని, వైసీపీ రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవిరెడ్డికి వివరించారు. విజయవాడలో బుధవారం జరిగిన మహిళా విభా గం అధ్యక్షురాలు సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డిని ఆమె ఈ సందర్భంగా కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మహిళల కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మహిళల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమెకు వివరించారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా వైసీపీ వెంట నడిచేలా ఆ దిశగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని విజయ సాయిరెడ్డి సూచించినట్లు శ్రీదేవి పేర్కొన్నారు.

పంట రుణాల పునరుద్ధరణ దుస్థితి

- వ్యవసాయ రుణాలు రెన్యువల్ కోసం రైతుల ఇక్కట్లు
- కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళలు

కుర్చీలు లేక గేటు బయట ఎండలో నిల్చున్న మహిళలు, రైతులు

విడపనకల్లు, జూన్ 7 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో మండలానికి చెందిన రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు పునరుద్ధరణ కోసం వెళితే అక్కడ ఎండ వేడిమికి తట్టుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విడప నకల్లు కెనరా బ్యాంకు వద్ద కనీసం కూర్చోవడానికి నీడ లేక కుర్చీలు లేక తాగునీరు లేక మహిళా రైతులు, పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా వున్న మనలాంటి వ్యవసాయ సమా జంలో రైతులు తమ జీవనోపాధిని కొనసాగించడానికి సకాలంలో రుణ సౌకర్యాల లభ్యత చాలా అవసరం. రైతులకు వారి వ్యవసాయ అవసరాలను తీర్చడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంలో పంట రుణాలు కీలకపాత్ర పోషిస్తాయి. రైతులకు ప్రాథమిక బ్యాంకింగ్ సేవలను పొందడం చాలా కీలకం. వ్యవసాయ రుణాలను నిర్వహించడానికి అంకితమైన సిబ్బంది వంటి అవసరమైన బ్యాంకింగ్ మౌళిక సదుపాయాలు లేవు. కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల పంట రుణాల పునరుద్ధరణ ప్రక్రియలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో అయితే కనీస ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో పంట రుణాల పునరుద్ధరణలో రైతులు, మహిళలు చాలా అవస్తలు పడుతున్నారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో ఆర్థిక లావాదేవీలు సజావుగా సాగేలా చేయడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే బ్యాంకు ప్రాంగణంలో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో బ్యాంకు అధికారులు విఫలమయ్యారు. విడపనకల్లు కెనరా బ్యాంకును సందర్శించే ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు ఆవరణలో తాగడానికి గుక్కెడు నీరు లేకపోవడంతో ఖాతాదారులు సమీపంలోని కూల్‌డ్రింక్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకులో కూర్చోవడానికి స్థలం అవసరం. దురదృష్టవశాత్తు విడపనకల్లు కెనరా బ్యాంకులో వృద్ధులు, గర్భవతులు, దివ్యాంగులు కూర్చోవడానికి సీట్లు ఏర్పాటు చేయకపోవడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కెనరా బ్యాంకులో ఖాతాదారులకు అవసరమైన టాయిలెట్ల సౌకర్యం కల్పించడంలో విఫలమవడంతో ఖాతాదారులు, మహిళలు తీవ్ర అవస్తలు పడుతున్నారు. డాక్యుమెంటేషన్ అవాంతరాలు పునరుద్ధరణ ప్రక్రియ తరుచుగా విస్తృ తమైన వ్రాతపనిని కలిగి వుంటుంది. ఇందులో నవీకరించబడిన భూమి రికార్డులు, రుణ చెల్లింపు చరిత్ర మరియు ఇతర పత్రాల సమర్పణ వుంటుంది. ఏదైనప్పటికి అవగాహన మరియు మార్గదర్శకత వ్యంలేకపోవడం, అంకిత మైన సిబ్బంది లేకపోవడంతో రైతులు సంక్లిష్టమైన డాక్యుమెంటేషన్ అవసరాలను నావిగేట్ చేయడం కష్టతరంగా వుంటోంది. విడపనకల్లు కెనరా బ్యాంకు బ్రాంచ్‌లో నగదు వావాదేవీల దరఖాస్తులు పూరించడానికి బ్రోకర్లను ఆశ్రయి ంచి మామూలు ఇవ్వాల్సి వస్తుందంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అంటున్నదే కానీ ప్రజలకు అనేక కష్టాలు పెడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం బ్యాంకు అధికారులు స్పందించి బ్యాంకుల్లో కనీస ప్రాథమిక సౌకర్యాల ఏర్పాటుకు ప్రాధాన్యతనివ్వాలి. అదనంగా రుణ పునరుద్ధరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక వ్యవసాయ రుణ సెల్లను ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరుతున్నారు.

గుర్తింపు లేని పాఠశాలలను సీజ్ చేస్తాం

- అనంతపురం డీఈఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను సీజ్ చేస్తామని, పాఠశాల ఆవరణము తరగతి పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ బుధవారం ఒక ప్రకటనలో ఆదేశించా రు. ముందస్తు అడ్మిషన్లు జరపకూడదని, డొనేషన్‌లు, డెవలప్ మెంట్ ఫీజు వసూలు చేయారాదని, యూనిఫారం, పుస్తకాలను విక్రయించకూడదని, స్కూల్ బస్ కలిగిన పాఠశాల యాజమాన్యం తప్పనిసరిగా సంబంధిత శాఖ ద్వారా వాహన ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పకుండా పొందవలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందిన డ్రైవర్స్‌నే నియమించాలని, స్కూల్ ఫీజు వివరములను పాఠశాల తప్పకుండా ప్రదర్శించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలలకు విరుద్ధంగా ఎవరైనా పాఠశాల నిర్వహజంచిన యెడల ఆ పాఠశాల గుర్తింపును శాశ్వితంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు.

జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి

- శాస్త్రీయ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకుపోండి - ఆర్ట్స్ కాలేజీలో పోస్టర్ విడుదల

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త బ్యూరో

సైన్స్ పట్ల ఆసక్తి ఉన్న వారందరూ జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని, మాజీ ఎమ్మెల్సీ డా.గే యానంద్ పిలుపునిచ్చారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీలో ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డితో కలిసి జెవివి సభ్యత్వం పోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోనూ జిల్లాలోనూ జెవివి సభ్యత్వ క్యాంపెయిన్ జరుగుతుందని, ప్రజలకు కూడా సైన్స్‌ను చెప్పే ఒకే ఒక వేదిక ఒక విజ్ఞాన వేదిక అని డాక్టర్ గేయానంద్ అన్నారు. రాబోయే కాలంలో కాలేజీ విద్యార్థుళ కోసం జనవిజ్ఞాన వేదిక అనేక కార్యక్రమాలను చేపట్టబోతోందని, కాలేజీ విద్యార్థులు జన విజ్ఞాన వేదిక సభ్యులుగా చేరాలని కోరారు. విశ్వం ఆవిర్భావం, జీవి పుట్టుక, మానవ పరిణామం, సమాజ పరిణామం, సైన్స్‌లో తాజా ఆవిష్కరణలు, ఈ అంశాలపై సైన్స్ కాసులను జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు విస్తృతంగా నిర్వపాజంచనున్నదని తెలియజేశారు. ఆసక్తిఉన్నవారు ఎవరైనా, ఈ క్లాసులలో పాల్గొనవచ్చని అన్నారు. గ్రామ ంలో వ్యాప్తి చెందే మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ ప్రచారం చేయాలనుకునే యువతీ యువకులు జనవిజ్ఞాన వేదికలో చేరాలని కోరారు. ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. శాస్త్రీయ భా వాల ప్రచారంలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. చదువులపై శ్రద్ధ పెట్టే విద్యార్థులు ఎక్కువ మందే ఉన్నారని, వారికి తగిన సహాయ సహకారాలు సమాజం నుంచి లభించాలని అన్నారు. ఈ కార్యక్రవంలో జనవిజ్ఞాన వేదిక నగర ప్రధాన కార్యదర్శి గాంగేనాయక్, జిల్లా కోశాధికారి రామిరెడ్డి, ఇంకా విద్యార్థులు పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

గుంతకల్లు టౌన్, జూన్ 7 ప్రభాతవార్త

అదాని ఇచ్చే కమీషన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అదానితో చేతులు కలిపి విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపుతోందన్నారు. బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లులోని స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత జూన్ నెలలోనే విద్యుత్ చార్జీలు మూడు మార్లు పెంచడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తూచా తప్పకుండా పాటిస్తున్నారన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆ సంస్కరణలు వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. అలాగే పోలవర ం ప్రాజెక్ట్‌ను 2020 డిసెంబర్ చివరికి పూర్తి చేస్తామని మూడుమార్లు తేదీలు మార్చినా పూర్తిచేయలే కపోయారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజ లను మభ్యపెట్టేందుకే అమలుకాని హామీలు ఇస్తున్నారన్నా రు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తున్న నవయుగ కంపెనీని పక్కన పెట్టి రివర్స్ టెండరింగ్ పేరుతో ఇతర కంపెనీ లకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు అప్పచెప్పారన్నారు. పూర్తిస్థాయి నీటి మట్టం 150 అడుగుల ఎత్తుకు నిర్మించాల్సిన పోలవరంను 135 అడుగులకు కేంద్ర ప్రభుత్వం కుదించిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ 150 అడుగుల ఎత్తు వుంటే కృష్ణా, డెల్టా, రాయల సీమకు నీరు తరలించడం సులువు అవుతుందని దివం గత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెప్పడం జరిగిందని గుర్తుచే శారు. అలాగే కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల రాయలసీమ తీవ్రంగా నష్టపో యే ప్రమాదం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కలుగచే సుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశా రు. వైకాపా ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో ఒక ప్రాజెక్ట్ కాదుకదా కనీసం ఒక కాలువ కూడా నిర్మించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష, ప్రతిపక్ష పార్టీలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ వ్యతి రేక విధానాలను ఎండగడ తామని ఆయన తెలిపారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ దేశంలోనే అనంతపురం జిల్లాలో వేరు శనగ పంటను రైతులు అత్యధికంగా 25 లక్షల ఎకరాల్లో పండించేవారన్నారు. విత్తనాలు, మందులు, ఎరువుల ధరలు పెరగడంతో కేవలం 6 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగుచేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులు, మందులు సబ్సిడీతో పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజ కవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజే ష్‌గౌడ్, మండల కార్యదర్శి రాముురాయల్ పాల్గొన్నారు.

బత్తలపల్లి ఎంపిపిగా బగ్గిరి త్రివేణి

- నేడే ప్రమాణ స్వీకారం

బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి, జూన్ 7 ప్రభాతవార్త

బత్తలపల్లి మండల ఎంపిపిగా బగ్గిరి త్రివేణి ఎంపిక లాంచనప్రాయంగా జరగనుంది. గురువారం నాడు ఎంపిపి ఎన్నికతో పాటు ప్రమాణ స్వీకారం చేయడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ఎన్నికలకు ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీదేవి అన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గజ్జల వెంగళరెడ్డి ఇంచార్జ్ ఎంపిపిగా వుండగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ ఎంపికకు జిల్లా సర్వే డిపార్ట్‌మెంట్ డిఎస్ఓ రామక్రిష్ణను మండల ప్రత్యేకాధికారిగా వుండగా, ఎన్నికల అధికారిగా కలెక్టర్ నియమించారన్నారు. మండలంలో అప్పరా శ్చెరువు ఎంఎటిసిగా విజయం సాధించిన బగ్గిరి త్రివేణిని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపిగా ఎన్ను కోనున్నారు. బగ్గిరి త్రివేణి ఎంపిపిగా ప్రమాణ స్వీకారం చేయనుండడంతో పార్టీ నాయకులు, అభిమానులు కూడలిలో అభినం దనలు, స్వాగతం పలుకుతూ భారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు.

టిటిసి పరీక్షకు ఫీజు చెల్లించండి

అనంతపురం న్యూటౌన్, జూన్ 7 ప్రభాతవార్త

టిటిసి-2023 టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ (లోయర్ గ్రేడ్) థియరీ పరీక్షలు అనంతపురం జిల్లాలో ఆగస్టు-2023 నెలలో నిర్వహించబడుతుందని, టిటిసి-42 రోజుల శిక్షణా కోర్సును అభ్యసిస్తున్న అర్హులైన అభ్యర్థులందరూ, మునుపటి పరీక్షలలో ఫెయిల్ అయిన అభ్యర్థులు తమ వివరాలను, పరీక్ష రుసుమును సంబంధిత కోర్సు ఇన్స్ట్రక్టికి సమర్పించాలని డిఈఓ ఎం.సాయి రామ్, ఏసి గోవిందనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ఆఫీసు వెబ్‌సైట్ చిరునామాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 20 నుంచి 26వ తేది వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని, ఈ నెల 29 నుంచి 30 వరకు రూ.50 రుసుముతో ఫీజు చెల్లించాలన్నారు. ఇన్‌చార్జ్ ద్వారా వెబ్ అప్లికేషన్ ఫారములు, ఎన్‌టిఆర్‌లను డిఈఓ కార్యాలయంలో సమర్పించ డానికి చివరి తేదీ జూలై 3 అని, పరీక్షకు నిర్దేశించిన రుసుము రూ.150 (నూట యాభై రూపాయలు మాత్రమే) అని తెలిపారు. ఆన్లైన్ అప్లికేషన్ (లాగిన్ తర్వాత)లోపై చూపబడిన వెబ్ లింగ్ ద్వారా పరీక్ష రుసుమును చెల్లిం చాలన్నారు. మాన్యువల్ చలాన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబడవు.

చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నియోజకవర్గంలోని 50 చెరువులకు నీరు
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పాలాభిషేకం చేస్తున్న వైకాపా నాయకులు

జీవో పత్రాలను చూపుతున్న వైసీపీ నేతలు

శింగనమల,జూన్ 7 ప్రభాతవార్త

నియోజకవర్గ చరిత్రలోనే ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డిలు కొత్త చరిత్రను స